# ప్రథమ చికిత్స

1. ఎవరైనా వ్యక్తి ప్రమాదానికి గురై హఠాత్తుగా అస్వస్థత చెందినప్పుడు వెంటనే తాత్కాలికంగా అందించే సహాయం?

జ. ప్రథమ చికిత్స

2. ఆకస్మికంగా ప్రమాదాలు సంభవించినప్పుడు వ్యక్తిని వైద్యుని వద్దకు తీసుకొని వెళ్లేలోపు ఆ వ్యక్తికి చేయాల్సిన సహాయం?

జ. ప్రథమ చికిత్స

3. ప్రథమ చికిత్సకు ఆద్యుడు?

జ. ఇస్‌మార్క్

4. 1879లో ఏ అంబులెన్స్ సేవల వల్ల ప్రథమ చికిత్స ప్రజాదరణ పొందింది?

జ. సెయింట్ జాన్స్ అంబులెన్స్ సేవలు

## వడదెబ్బ/ ఎండదెబ్బ

1. శరీరం నుంచి నీరు, లవణాలు నష్టపోవడాన్ని ఏమంటారు?

జ. నిర్జలీకరణం

2. వేడి ప్రదేశాల్లో పని చేసేవారు ఆకస్మికంగా స్పృహ కోల్పోవడాన్ని ఏమంటారు?

జ. వేడిసిన్ కోప్

3. శరీరం నుంచి సోడియం క్లోరైడ్ చెమట ద్వారా నష్టపోవడం వల్ల ఏర్పడే స్థితి?

జ. వేడి కొంకర్లు

4. నిర్జలీకరణం ఎవరిలో ఎక్కువగా జరుగుతుంది?

జ. స్టవులు, కొలుములు, బాయిలర్ల వద్ద పని చేసేవారిలో

5. ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు చర్మంలో ఉద్రిక్తత చెందే గ్రాహకాలు?

జ. ఉష్ణగ్రాహకాలు

6. ఉష్ణ పరిస్థితుల వల్ల కలిగే అతి ప్రమాదకర సమస్య?

జ. వడదెబ్బ

SAKSHI

7. వేసవిలో ఎండ తీవ్రత వల్ల కలిగే సమస్య?

జ. వడదెబ్బ లేదా ఎండదెబ్బ

8. వడదెబ్బ లక్షణాలు?

జ. తలనొప్పి, తల తిరగడం, సరిగా చూడలేకపోవడం, జ్వరం

9. వడదెబ్బ తగిలినప్పుడు శరీర ఉష్ణోగ్రత ఎంత ఉంటుంది?

జ. 105 – 107 డిగ్రీల ఫారన్ హీట్

10. శరీరంలోని ఉష్ణక్రమతా సాధనం సక్రమంగా పనిచేయక పోవడం వల్ల తలెత్తే సమస్య?

జ. వడదెబ్బ

11. వడదెబ్బ తగిలిన వ్యక్తి ఉష్ణోగ్రత ఎంత వరకు తగ్గించాలి?

జ. 101–102 డిగ్రీల ఫారన్‌హీట్

12. వడదెబ్బ ఎవరిలో ఎక్కువగా ఉంటుంది

జ. మగవారిలో

## అగ్ని ప్రమాదాలు

13. వేడి వల్ల శరీరానికి కలిగే గాయాన్ని ఏమంటారు?

జ. కాలడం

14. కాలుట ఎన్ని రకాలు? అవి ఏవి?

జ. 3 రకాలు 1. ప్రథమ దశ, 2. ద్వితీయ దశ, 3. తృతీయ దృశ

15. కాలినప్పుడు ఏ దశలో చర్మం పై పొర మాత్రమే దెబ్బ తింటుంది?

జ. ప్రథమ దశ

16. ప్రథమ దశలో చర్మం కాలినచోట బాధ తగ్గించేందుకు చేయాల్సింది?

జ. చల్లని నీరు పోయాలి

17. ఏ దశలో చర్మం లోపలి భాగం దెబ్బ తింటుంది?

జ. ద్వితీయ దశ

18. ద్వితీయ దశలో చేయాల్సిన ప్రథమ చికిత్స?

జ. ప్రతి 15 లేదా 20 నిమిషాలకు తగుమాత్రం నీరు, పాలు వంటి ద్రవ పదార్థాలను తాగించాలి.

19. మొత్తం చర్మం, కండరాలు నష్టపోవడం ఏదశలో జరుగుతుంది?

జ. తృతీయ దశ

20. రసాయనిక పదార్థాల వల్ల చర్మం కాలితే ఆభాగాన్ని దేనితో కడగాలి?

జ. నీటితో

21. క్షారాల వల్ల చర్మం కాలితే ఆభాగాన్ని దేనితో కడగాలి?

జ. వెనిగర్

22. ఆమ్లాల వల్ల చర్మం కాలితే ఆభాగాన్ని దేనితో కడగాలి?

జ. సోడియం బై కార్బోనేట్(వంట సోడా)

## పాముకాటు

23. మనదేశంలో సామాన్యంగా ఉండే విషపు పాములు?

జ. తాచుపాము, నాగుపాము, కట్లపాము, రక్తపింజర, సాస్కేల్ వైపర్

24. తాచుపాము శాస్త్రీయ నామం?

జ. నాజానాజా

25. నాగుపాము శాస్త్రీయ నామం?

జ. ఓఫియో ఫేగస్ హెన్న

26. కట్లపాము శాస్త్రీయ నామం?

జ. బంగారస్ సిలూరియస్

27. రక్త పింజర శాస్త్రీయ నామం?

జ. బంగారస్ ఫాసియేటస్

28. సాస్కేల్ వైపర్ శాస్త్రీయ నామం?

జ. ఎకిస్ కారినేటా

29. రస్సెల్ వైపర్ శాస్త్రీయ నామం?

జ. వైపేరా రస్సెలి

30. పాము విషంలో ఉండే రసాయన పదార్థాలనేమంటారు?

జ. టాక్సిన్‌లు

31. నాడీ మండలం మీద ప్రభావం చూపే టాక్సిన్‌లను ఏమంటారు?

జ. న్యూరోటాక్సిన్‌లు    ఉదా:-తాచుపాము, కట్లపాము

SAKSHI

32. రక్తనాళాల మీద ప్రభావం చూపే టాక్సిన్‌లను ఏమంటారు?

జ. హిమోటైలిక్ టాక్సిన్‌లు ఉదా:-రక్తపింజర

33. సముద్ర పాము విషం దేని మీద ప్రభావం చూపుతుంది?

జ. కండరాలు

34. విషం లేని సర్పాలు వేసిన కాటు ఏ ఆకారంలో ఉంటుంది?

జ. 'యు' ఆకారం

35. కాటు వేసిన చోట ఒకటి లేదా రెండు కోరల గుర్తులుంటే అది ఏ రకమైన పాము?

జ. విషపు పాము

36. కనురెప్పలు మూతపడటం, సరిగా మాట్లాడలేక పోవడం, సరిగా నడవలేక పోవడం, శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది కలగడం తదితర లక్షణాలు ఏ టాక్సిన్‌ల ప్రభావం?

జ. న్యూరోటాక్సిన్

37. గాయానికి 5 సెం.మీ పైన హృదయం దిశలో గుడ్డను బిగుతుగా కట్టడాన్ని ఏమంటారు?

జ. టోర్నికిట్

38. కరచింది ఏ విషపు పామో తెలియనప్పుడు రోగికి ఇచ్చే విరుగుడు?

జ. పాలీ-వేలెంట్ వీనం

39. కరిచింది ఏ పామో గుర్తించినప్పుడు రోగికి ఇచ్చే విరుగుడు?

జ. ఏంటి వీనమ్

40. మనదేశంలో ప్రతి ఏడాదీ పాముకాటుతో ఎంతమంది చనిపోతున్నారు?

జ. 15,000 మంది

## ఎముకల విరుపులు

41. ప్రథమ చికిత్స ముఖ్య లక్ష్యం?

జ. ప్రమాదానికి గురైన వ్యక్తిని బతికించడం, బాధ, విపత్తు నుంచి విముక్తుడ్ని చేయడం

42. మూసివేసిన ఎముకల విరుపు అని ఏ విరుపునంటారు?

జ. సామాన్య ఎముకల విరుపు

43. ఎముక మాత్రమే విరిగి ఏ విధమైన గాయం కనిపించని ఎముకల విరుపు?

జ. సామాన్య ఎముకల విరుపు

44. ఓపెన్ ఎముకల విరుపుకు మరో పేరు?

జ. చాలాచోట్ల ఎముకల విరుపు

45. ఎముక విరగడంతో పాటు గాయం కూడా కనపడే ఎముకల విరుపు?

జ. చాలాచోట్ల ఎముకల విరుపు

46. ఏ విరుపులో విరిగిన ఎముకల కొనలు ఒకటి లేదా రెండు వైపులా పొడుచుకొని వస్తాయి?

జ. ఓపెన్ ఎముకల విరుపు

47. సరిగా చికిత్స చేయకపోతే సంక్రమణకు గురయ్యే ఎముకల విరుపు?

జ. ఓపెన్ ఎముకల విరుపు

48. ఏ విరుపులో ఎముకలతో పాటు కాలేయం, మెదడు, పేగులు, ప్లీహం, రక్తనాళాలు పాడవుతాయి?

జ. జటిలమైన ఎముకల విరుపు

49. ఎముక పలుచోట్ల విరిగితే అది ఏ విరుపు?

జ. విఖండిత ఎముకల విరుపు

50. ఏ ఎముకల విరుపులో విరిగిన ఎముక రెండు కొనలు ఒక దానిలో ఒకటి దూసుకెళ్తాయి?

జ. తాకిడి ప్రభావం వల్ల ఎముకల విరుపు

51. ఎముక విరగకుండా కేవలం వంగడం ఏ విరుపు?

జ. లేత ఎముక విరుపు

52. చిన్న పిల్లల్లో కనిపించే ఎముకల విరుపు?

జ. లేత ఎముక విరుపు

53. నీట మునిగిన వ్యక్తికి శ్వాసక్రియ వెంటనే జరిగేట్లు చేయడం దేని ముఖ్య ఉద్దేశం?

జ. ప్రథమ చికిత్స

54. ప్రథమ చికిత్సలో నీట మునిగిన వ్యక్తికి కృత్రిమ ఉచ్ఛ్వాస, నిశ్వాసలను నిమిషానికి ఎన్నిసార్లు చేయాలి?

జ. 16–18 సార్లు

SAKSHI